# 10. p-బ్లాకు మూలకాలు

## (IIIA-13 వ గ్రూపు మూలకాలు)

### స్టడీ నోట్స్

| 13 |
|---|
| B |
| Al |
| Ga |
| In |
| Tl |
| – |

**1.** గ్రూపు 13 మూలకాలు బోరాన్(B), అల్యూమినియం(Al), గాలియం(Ga), ఇండియం(In) మరియు థాలియం(T*l*):

**2.1** IIIA గ్రూపు మూలకాల సాధారణ ఎలక్ట్రాన్ విన్యాసం $ns^2\ np^1$.

**2.2** IIIA గ్రూపు మూలకాల వేలన్సీ 3. మరియు వాటి సాధారణ ఆక్సీకరణ స్థితులు –3, +1, +3.

**3.1** బోరాన్ అలోహం. మిగిలిన మూలకాలన్నీ లోహాలు.

**3.2** బోరాన్ యొక్క గరిష్ఠ కోవేలన్సీ 4.

**3.3** బోరాన్ యొక్క ఆక్సైడ్ ఆమ్ల స్వభావం కలవి.

**3.4** బోరాన్ యొక్క హాలైడ్‌లు ఎలక్ట్రాన్ కొరత గల అణువులు.

**3.5** బోరాన్, డై హైడ్రోజన్‌తో కలిసి $B_2H_6$ ను ఏర్పరుచును. దీనిని డై బోరేన్ (రంగులేని వాయువు) అని అంటారు.

**3.6** డై బోరేన్ ఎలక్ట్రాన్ కొరత గల సమ్మేళనం.

**3.7** డై బోరేన్ లో త్రికేంద్రక ద్వి ఎలక్ట్రాన్ బంధం వుంటుంది.

**3.8** డై బోరేన్‌ను అధిక అమ్మోనియాతో కలిపి వేడిచేసినపుడు 'బోరజోల్' ను ఏర్పరుస్తుంది.

**3.9** బోరజోల్‌ను ఇనార్గానిక్ బెంజీన్ $(B_3N_3H_6)$ అని కూడా అంటారు.

**3.10** బోరాన్ మరియు డై ఆక్సిజన్ యొక్క రెండు ముఖ్యమైన సమ్మేళనాలు బోరిక్ ఆమ్లం మరియు బొరాక్స్.

**3.11** బోరిక్ ఆమ్లం ( $H_3BO_3$) ను ఆంటిసెప్టిక్‌గా వాడతారు.

**3.12** బొరాక్స్ $(Na_2B_4O_7.10\,H_2O)$ను (i) టంకం వేయడానికి, వెల్డింగ్‌లోను (ii) కాంతీయ అద్దాలు, పైరెక్స్ గ్లాస్‌లను చేయడానికి (ii) పరిరక్షకంగాను వాడతారు.

**4.1** భూతలంపై విస్తృతంగా వుండే మూలకాల్లో అల్యూమినియం మూడోది.

**4.2** అల్యూమినియం యొక్క గరిష్ట సంయోజకత 3.

**4.3** అల్యూమినియం +3 ఆక్సీకరణ స్థితిని ప్రదర్శిస్తుంది.

**4.4** అల్యూమినియం యొక్క ఆక్సైడ్‌లు ద్విస్వభావ ఆక్సైడ్‌లు.

**4.5** అల్యూమినియం యొక్క హాలైడ్‌లు ఎలక్ట్రాన్ కొరత గల అణువులు.

**4.6** 'Al' యొక్క రెండు ముఖ్యమైన ఖనిజాలు (i) బాక్సైట్ – $Al_2O_3 . 2H_2O$ (ii) క్రియోలైట్ - $Na_3AlF_6$.

**4.7** $Fe_2O_3$ మలినంగా కలిగివున్న బాక్సైట్‌ను 'ఎర్ర బాక్సైట్' అంటారు. దీనిని హాల్ విధానంలోను మరియు బేయర్ విధానంలోను శుద్ధి చేస్తారు.

**4.8** $SiO_2$ మలినంగా కలిగి ఉన్న బాక్సైట్‌ను 'తెల్ల బాక్సైట్' అంటారు. దీనిని సర్‌పెక్స్ విధానంలో శుద్ధి చేస్తారు.

**4.9** అల్యూమినియం పౌడర్ మరియు బేరియం పెరాక్సైడ్‌లు మిశ్రమాన్ని 'జ్వలన మిశ్రమం' అంటారు.

**4.10** అల్యూమినియం పౌడర్ మరియు అమ్మోనియం నైట్రేట్‌ల మిశ్రమాన్ని 'అమ్మోనాల్' అని అంటారు.

**4.11** 1:3 నిష్పత్తిలో ఉండే అల్యూమినియం పౌడర్ మరియు ఫెర్రిక్ ఆక్సైడ్‌ల మిశ్రమాన్ని థెర్మిట్ మిశ్రమం అంటారు.

**4.12** $X_2SO_4.Y_2(SO_4)_3.24H_2O$ సాధారణ ఫార్ములాతో చూపించే ద్వంద్వ లవణాల వర్గానికి గల పేరు 'ఆలమ్'.

ఇక్కడ $X = Na^+, K^-, Rb^+, Cs^+$ లేదా $NH^+_4$ $Y = Fe^{+3}, Al^{+3}, Cr^{+3}, Mn^{+3}$.

**పొటాష్ ఆలమ్ :** $K_2SO_4.\ Al_2\ (SO_4).24H_2O$

**ఫెర్రిక్ ఆలమ్ :** $(NH_4)_2\ SO_4.Fe(SO_4)_3.24H_2O$.

BABY BULLET-Q